పత్రికాప్రకటన కాకినాడ, 8.3.2020

ఎస్సి, ఎస్టి ప్రజలపై దాడులు, దురాగతాలను అరికట్టే లక్ష్యంగా ఈ వర్గాలు నివసించే ఆవాసాల్లో ప్రతి నెల 30వ తేదీన పౌరహక్కుల రోజు పాటించి వారి రక్షణ, భద్రతల కొరకు ఏర్పాటైన చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ సభ్యులు డా.కె.నరహరి వరప్రసాద్ పోలీస్, రెవెన్యూ అధికారులను కోరారు.

ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర ఎస్సి., ఎస్టి కమీషన్ సభ్యులు డా.కె.నరహరి వరప్రసాద్ స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఎస్.సి, ఎస్టి వర్గాల ప్రజల నుండి ఫిర్యాదులు, విజ్ఞాపనలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఎస్సి, ఎస్టి సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొని వ్యక్తిగత, సామాజిక పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను కమీషన్ సభ్యునికి తెలియజేసారు. అనంతరం ఆయన జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో ఎస్సి, ఎస్టి ప్రజల రక్షణ, అరాచాకాలు, అకృత్యాలకు లోనైన వారికి అందించిన ఆర్థిక, న్యాయ పరిహారాలు, పెండింగ్ కేసులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నుండి 2020 ల మధ్య జిల్లాలో అట్రాసిటీ కేసుల సంఖ్య తగ్గడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర సహాయం అందించాలని, దురాగతాలకు పాల్పడిన వారెవరూ శిక్షపడకుండా తప్పించుకోకుండా పటిష్టంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎస్సి, ఎస్టి ప్రజల రక్షణకు ఏర్పాటైన చట్టాలపై అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారా ఎస్సి, ఎస్టి ప్రజల్లో స్వీయ రక్షణకు, ఇతర వర్గాల ప్రజల్లో ఎస్సి, ఎస్టి ప్రజల హక్కుల పట్ల గౌరవం పెంపొందించేదుకు కృషి చేయాలన్నారు. ఇందుకు ప్రతి నెల 30వ తేదీన ఎస్సి, ఎస్టి ఆవాసాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను పోలీస్, రెవెన్యూ, సంక్షేమ సంఘాలు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఎస్సి, ఎస్టి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి నెలా ఆఖరు వారంలో ప్రత్యేక గ్రివెన్స్ సెల్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయి ఎస్సి, ఎస్టి విజిలెన్స్ కమిటీ సమావేశాలు ప్రతి మూడు నెలల కొకసారి క్రమం తప్పకుండా నిర్వహించాలని, అలాగై డివిజన్, మండల స్థాయిలో కూడా విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. జన వ్యవహారంలో హరిజన, గిరిజన, దళిత వంటి పదాల వినియోగాన్ని పూర్తిగా విడనాడాలని ఆయన కోరారు. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారులు తమ సమస్యలను కమీషన్ సభ్యునికి అందజేశారు.

జిల్లాలో తుని, జగ్గంపేట, కాకినాడలో వున్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మాణం చేపట్టాలని ఎస్.సి, ఎస్.టి మోనిటరింగ్ మరియు విజిలెన్స్ కమిటీ సభ్యులు కమ్ము చిన్న అర్జీని అందివ్వగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా డిఆర్ఓ ఆదేశించారు.

ఎస్.సి ఉపకులానికి చెందిన మోచికులస్తులమైన తమకు గత కొంతకాలంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీ లోన్లు తమకు అందడం లేదని, మోచికుల సంక్షేమానికి చెందిన బి.బలభద్రరావు, కె.పద్మనాభం, తదితరులు అర్జీని అందివ్వగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ఎస్.సి కార్పొరేషన్ ఇడిని ఆదేశించారు.

షెడ్యూల్ తెగలకు చెందిన ఎరుకుల కులస్తుల జీవనాధారమైన పందుల పెంపకంనకు ప్రత్యమ్నాయ ప్రాంతాలు చూపకుండా నిర్మూలించే విధంగా అధికారులు తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని మరియు ఎరుక కులస్తులకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించడం లేదని సగడాల ధర్మరాజు, గరికిపాటి గోవిందు, గరికిపాటి శ్రీనివాసులు, తదితరులు అర్జీని అందివ్వగా ఈ సమస్యను పరిష్కించవలసిందిగా డిఆర్ఓ ఆదేశించారు.

12వసంవత్సరాలు వృత్తి అనుభవం పొందిన సెకండ్రీ గ్రేడ్ ఉపాధ్యాయులందరికి పాఠశాల సహాయకులుగా హోదా కల్పించడంతో పాటు 2003 డిఎస్ ఉపాధ్యాయులకు పాత పింఛను వర్తింపజేయాలని, సెకండ్రీ గ్రేడ్ టీచర్ల ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ఎన్.వరప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కారం నిమిత్తం ఉన్నత విద్యాశాఖాధికారులతో చర్చించి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఏకలవ్య ఎస్.టి యూనైటెడ్ ఎంప్లాయ్సు అసోసేషన్ సభ్యులు తమకు జిల్లాలో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, గిరిజన భవన్ నిర్మించాలని మరియు రోస్టర్ ప్రకారం అన్ని శాఖలలో ప్రమోషన్, బ్యాక్ లాంగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఎ.శ్రీను, తదితరులు అర్జీని అందివ్వగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా డిడి ట్రైబుల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు.

ఏలేశ్వరం మండలం తూర్పులక్ష్మీపురం గ్రామంలో నివశిస్తున్న ఎస్.సి కులస్తులకు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన కాలం 2005 సంవత్సరం ఎస్.సి కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు చేసి ఇచ్చారని కాని ఇప్పటి వరకు ఆ భూమి మాకు అందలేదని ఎమ్.రాంబాబు, బచ్చల యేసుబాబు, మోర్తా నాని, తదితరులు అర్జీని అందివ్వగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా డిఆర్ఓను ఆదేశించారు.

నవరత్నాలు - పేదలందరికీ కార్యక్రమం ఇళ్ల స్థలాల కోసం గతంలో ఎస్సిలకు అసైన్ చేసిన భూములను వెనుకకు తీసుకుంటున్నారని, భూసేకరణలో ఎస్సి అసైన్డ్ భూములను మినహాయించాలని ఫోరమ్ ఫర్ ఆర్టిఐ ప్రతినిధి చేతన అర్జీ సమర్పించారు.

2014లో ఎస్టి విద్యార్థుల కొరకు రాజీవ్ విద్యా మిషన్ క్రింద నడిపిన ప్రత్యేక పాఠశాలల నిర్వహణ బిల్లలు ఇప్పటి వరకూ చెల్లించ లేదని, సత్వరం చెల్లించేట్లు ఆదేశించాలని సన్ ఎన్జిఓ ప్రతినిధి బాలు అక్కిస కోరారి.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, అడ్మిన్ ఎస్.పి కరణం కుమార్, జెడి సోషల్ వెల్ఫేర్ జె.రంగలక్ష్మీదేవి, డిఎస్ పి ఎస్.సి, ఎస్.టి సెల్-2 జి.ఏలియా సాగర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎమ్.సరస్వతి, కాకినాడ కమీషనర్ కె.రమేష్, కాకినాడ అర్బన్ తాహసిల్దార్ వైహెచ్.ఎస్.సతీష్, డిఎస్ డబ్ల్యూఓ జెవి రమణ, ఎస్.సి, ఎస్.టి మోనిటరింగ్ మరియు విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎమ్.రాంబాబు, నక్కాచిట్టిబాబు, కె.చిన్నిబాబు ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)